ప్రజాశక్తి
గురువారం 7 సెప్టెంబర్ 2023 5
అనంతపురం

జిల్లాకు 1078.57 మెట్రిక్ టన్నుల ఎరువులు

ఎరువులను పరిశీలిస్తున్న ఎడిఎం రవి

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాకు 2023-24 సీజన్‌కు స్పిక్ కంపెనీ ఎరువులు 1078.57 మెట్రిక్ టన్నులు బుధవారం ప్రసన్నాయపల్లి రైల్వే రేక్ పాయింట్ చేరినట్లు అనంతపురం వ్యవసాయ డివిజన్ ఏడీఏ ఎం.రవి బుధవారం తెలిపారు. జిల్లాకు వచ్చిన స్పిక్ ఎరువుల్లో యూరియా 466.21 మెట్రిక్ టన్నులు, డిఎపి 443.65 మెట్రిక్ టన్నులు, 20:20:0:13 114 మెట్రిక్ టన్నులు, సింగల్ సూపర్ పాస్పేట్ 53.85 మెట్రిక్ టన్నులు వచ్చాయన్నారు. వీటిని ఆయా డీలర్లకు కేటాయించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిరుగుప్ప వెంకటేష్ పాల్గొన్నారు.

- రాష్ట్రంలో రివర్స్ పాలన
- ఒక్క అవకాశంతో ఏపీ సర్వనాశనం
- టిడిపి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి
- టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు
- 2వ రోజు రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో పర్యటన

కౌకుంట్ల వద్ద డ్రిప్ ఇరిగేషన్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు నాయుడు

దోపిడీ పాలనను తరిమేద్దాం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం, రాయదుర్గం

అవినీతి, అక్రమాలు సాగిస్తున్న దోపిడీ ప్రభుత్వం వైసిపిని రాష్ట్రం నుంచి తరిమేద్దామని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. భవిష్యకు ష్యూరిటీ - బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు చంద్రబాబు రాయదుర్గం, కళ్యాణదుర్గంలో పర్యటించారు. మధ్యలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారుడు వివాహ రిసెప్షన్ జరుగుతున్న కౌకుంట్ల గ్రామానికెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ఉదయం రాయదుర్గం పట్టణంలో పల్లే ప్రగతి కోసం ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఇందులో యువత, మహిళలు, రైతులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, మేధావులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సాయంత్రం కళ్యాణదుర్గంలో పర్యటించారు. ఒంటిమిద్ది గ్రామ సమీపంలో అర్ధాంతరంగా ఆగిన హంద్రీనీవా కాలువ పనులు, లిఫ్ట్ పరికరాలను పరిశీలించి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. రాత్రి టీ సర్కిల్‌లో నిర్విహిచిన బహిరంగ సభలో ప్రసంగించారు. వైసీపీ పాలన ఆరంభం నుంచి అరచాకాలు, దోపిడీలు, దౌర్జన్యాలతో సాగుతోందన్నారు. రాష్ట్రభవితవ్యాన్ని భ్రష్టుపట్టించారని ఎద్దేవాచేశారు. అడుగడుగునా వైసీపీ నేతలు అరచకాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పథకాలన్నీ నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని సంక్షభంలోకి నెట్టవేసిన ప్రభుత్వం వైసిపి అన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం రైతాంగం కోసం రూ.968 కోట్లతో బీటీపీ ప్రాజెక్టుకు నీళ్లందించేందకు హంద్రీనీవాను ప్రారంభించి 26శాతం పనులు పూర్తి చేస్తే ఎన్నికల అనంతరం ఒక గంప మట్టిని కూడా తీసిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. సిగ్గులేని ముఖ్యమంత్రి తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచారని ఆకోశ్రం వెళ్లగక్కారు. జిల్లా అభివృద్ధి కోసం జీడిపల్లి, గొల్లపల్లి రిజర్వాయర్లు పూర్తి చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందని గుర్తుచేశారు. బిందు, తుంపర సేద్యం పరికరాలను నాడు 90శాతం సబ్సీడీతో రైతాంగాన్ని ఆదుకున్న ఘనత టీడీపీదే అన్నారు. నాడు మద్యపాన నిషేదం అంటూ నేడు విచ్చలవిడిగా మ్యదం విక్రయిస్తూ దోపిడికీ పాల్పడుతున్నారన్నారు. మంత్రి ఉషాశ్రీచరణ్ సుజలాన్ కంపెనీ ప్రతినిధులను బెదిరించి 160 ఎకరాల భూమిని ఎకరం రూ.లక్షతో కొనుగోలు చేశారని ఆరోపించారు. అదేభూమిని తాను లక్షకు కొనుగోలు చేసి పేదలకు పంచిపెడతానిని అందుకు మంత్రి ఉషాశ్రీచరణ్ సిద్ధమా అని ప్రశ్నించారు. సైకో సీఎం పోవాలంటే ఇంటికో సైనికుడు తయారై టీడీపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమంత రాయచౌదరి, ఉమామశ్వరనాయుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, పార్థసారథి, పరిటాల శ్రీరాం, గుండుమలతిప్పేస్వామి, మధుమంచి స్వరూప, మోరేపల్లి మల్లికార్జున, రామ్మోహన్‌చౌదరి, చంద్ర దండు ప్రకాష్‌నాయుడు, మారుతీచౌదరి, వైపి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్ధిష్ట ప్రణాళికతో ముందుకెళ్తాం

రాయదుర్గం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ స్థానానికి తీసుకువచ్చేలా నిర్ధిష్టమైన అభివృద్ధి సంక్షేమ ప్రణాళికతో ముందుకు వెళ్తామని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని వచ్చే ఎన్నికల్లో ప్రజలకు వివరించి వారి ఆశీర్వాదంతో విజయం సాధిస్తామని తెలిపారు. అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని రాయల్ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గస్థాయి ప్రముఖులు, మేధావులతో చంద్రబాబు బుధవారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి సైకో జగన్ ప్రతిపక్షాలు, ప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. తనతో పాటు కాలవ శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. తాను రాష్ట్రంలో నీటిపారుదల రంగంలో జరుగుతున్న నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలను నిలదీసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నానని చెప్పారు. బిటిపి, పేరూరు ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయలేదన్నారు. హంద్రీనీవా నీరు చిత్తూరు, పుంగనూరు, కుప్పం ప్రాంతాలకు తీసుకెళ్లక, వాటికి సమాంతర కాలువ పేరిట 5400 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆయన అనుయాయులకు ఆ పనులను జగన్ కట్టబెట్టారన్నారు. పుంగనూరులో ఎలాంటి డిపిఆర్ లేకుండా కృష్ణ వాటర్ బోర్డ్ అనుమతి లేకుండా ప్రాజెక్టు ఎగ్జిక్యూషన్ 3500 కోట్ల రూపాయల ఖర్చుతో చేశారన్నారు. ఎలాంటి నీటి కోటా లేకుండా వేలకోట్ల రూపాయల పనులు ఎలా చేపడతారని చంద్రబాబు ప్రశ్నించారు. రైతులకు చెప్పకుండా, వారికి పరిహారం ఇవ్వకుండానే పొలాల్లో కాలువలు కూడా తవ్వారన్నారు. తాను చిత్తూరు జిల్లా పర్యటనకు వెళ్తే తనపైనే దాడి చేసి తానే హత్యాయత్నం చేశానని తనపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. సైకో జగన్ పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆగస్టు నెలలో 122 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో చినుకు జాడలేని దుర్భర పరిస్థితులు వచ్చాయన్నారు. సౌర, పవన, జల విద్యుత్ ఆధునిక విధానాన్ని అమలు చేసి రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చేస్తామన్నారు. 2047 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండేలా తాము నిర్దిష్ట ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. మరో నాలుగు, లేదా ఆరు నెలల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయని ప్రజలు తమకు అండగా ఉండాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో పాటు వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాయదుర్గం అభ్యర్థి 'కాలవ'

చంద్రబాబుతో కలిసి ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న కాలవ

2024 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాయదుర్గం నియోజకవర్గం అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు ఉంటారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం నాడు రాయదుర్గంలోని రాయల్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ విషయం తెలిపారు. ఈ సమావేశంలో వ్యక్తమైన ఓ ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ తమ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు రాయదుర్గం అభ్యర్థిగా ఉంటారన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు అభ్యర్థిగా ఉంటారని రకరకాల ఊహగానాలకు చంద్రబాబు ప్రకటనతో తెరపడింది. ఇటీవల రాయదుర్గం అభ్యర్థిగా గుణపాటి దీపక్ రెడ్డి ఉంటారని, కాలవ శ్రీనివాసులు గుంతకల్లు, కళ్యాణదుర్గం అసెంబ్లీ లేదా అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా వెళ్తారనే ప్రచారం ఉండేది. చంద్రబాబు ప్రకటనతో ఈ ఊహాగానాలకు తెరదించినట్లు అయ్యింది.

పేదలపై అప్పుల వల

- ట్రాక్టర్ పేరుతో రూ.2 కోట్లకుపైగా అప్పుల భారం
- ఫైనాన్సియర్, ట్రాక్టర్ షోరూం యజమానులు కలిసి మోసం
- లబోదిబోమంటున్న బాధితులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పేదల అమాయకత్వం, బలహీనతలను ఆసరాగా చేసుకుని వలపన్నీ మాయమాటలతో రుణ భారాన్ని నెత్తిన మోపుతున్న ఘటనలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా కదిరి ప్రాంతంలో ఒక కార్పొరేట్ ఫైనాన్స్ సంస్థ, ట్రాక్టర్ షోరూమ్ యజమానాలు, మధ్య దళారీలు కలసి అమాయక నిరుపేదలపై రుణభారాన్ని మోపుతున్నారు. ఈ రుణం చెల్లించాల్సిన సమయం వచ్చినప్పుడు అసలు విషయం తెలసి మోసపోయిన అమాయకులు లబోదిబోమంటున్నారు. ఈ రకంగా కదిరి పట్టణంలోని ఒక్క షోరూమ్ పరిధిలోనే సుమారు 30 ట్రాక్టర్లను ఇచ్చి మాయం చేసి సుమారు రెండు కోట్లకుపైగా అప్పును పేదలపై మోపారు. ఇప్పుడు ఈ ట్రాక్టర్లు ఎక్కడున్నాయో కూడా రుణం తీసుకున్న వారికి తెలియకపోవడం గమనార్హం.

అంతా పక్కా పథకం ప్రకారమే

ఎక్కడైనా రుణమివ్వాలంటే సవాలక్ష విచారించి, అన్నీ సక్రమంగా ఉంటేనే ఇస్తారు. రుణం తీసుకునే వ్యక్తి ఏ రకంగా చెల్లించగలుగుతాడు, ఆయన ఆర్థిక స్థితిగతులేమిటి అన్న వివరాలు తెలుసుకుని రుణం ఇవ్వటం పరిపాటి. ఇక్కడ మాత్రం ఏమీ లేకుండానే పేదల అమాయకత్వాన్ని గుర్తించి కార్పొరేట్ ఫైనాన్స్ సిబ్బంది, షోరూమ్ యజమాని, గ్రామీణ స్థాయిలో ఇటువంటి వారిని గుర్తించే మధ్య దళారీ కలగలసి ఈ వ్యవహారాన్ని పక్కా పథకం ప్రకారం నడిపారన్న ఆరోపణలున్నాయి. పూర్తిగా నిరుపేదలుగా ఉండి ఏమీలేని వారికి కొంత మొత్తం ముట్టజెప్పి షోరూమ్ వరకు మధ్య దళారీ తీసుకొస్తాడు. షోరూమ్ యాజమాని, ఫైనాన్స్ సంస్థ సిబ్బంది నీకేమి కాదంటూ సంతకాలు తీసుకుని ఆయన పేరు మీద ట్రాక్టర్‌కు పూర్తి ఫైనాన్స్‌ను చేస్తారు. సంతకాలన్నీ తీసుకున్నాక అతడిని ఇంటికి పంపుతారు. వాస్తవానికి రుణం పొందిన వ్యక్తికి ట్రాక్టర్ కూడా అందజేయరు. దీన్ని మరో వ్యక్తికి అక్కడే లక్ష నుంచి రెండు లక్షలు తీసుకుని అమ్మేస్తారు. దానికి సంబంధించిన వివరాలు కూడా షోరూమ్ యజమాని వద్ద ఉండవు. కొంత సమయం తరువాత ఫైనాన్స్ సంస్థకు సంబంధించిన రికవరీ బృందాలు రుణం చెల్లించాలని వెళ్లిన సమయంలో బాధితులకు అసలు విషయం తెలుస్తోంది. పూటగడవటమే కష్టంగానున్న తాము ఇంత పెద్ద అప్పును ఏ రకంగా చెల్లించగలమని లబోదిబోమనే పరిస్థితి నెలకొంటోంది.

ఈ ఫొటోలో కన్పిస్తున్న వ్యక్తి పేరు దొడ్డప్ప. ఇతను రోజు కూలీ. ఇతని పేరుపై ఓ ట్రాక్టర్‌ను తీసుకున్నారు. ప్రస్తుతం ఇతని పేరుపై రూ.8 లక్షల అప్పు ఉంది. ఈ అప్పు కట్టాలని రికవరీ సిబ్బంది ఆయన ఇంటికి రావడంతో ఆయన తనకేం తెలియదని, అసలు ట్రాక్టరే తన వద్ద లేదని చెప్పాడు.

ఎవరూలేని దొడ్డప్పకు ఎనిమిది లక్షల రుణం

ఓబుళదేవరచెరువు మండలం వీర ఒబన్నగారిపల్లి గ్రామంలో దొడ్డప్ప అనే వ్యక్తి ఉన్నాడు. ఇతడికి భార్య, పిల్లలు ఎవరూలేరు. వ్యవసాయ భూమి కూడా 80 సెంట్లకు మించి లేదు. వ్యవసాయ కూలీ పనులకెళ్తేగానీ పూటగడవదు. మద్యం సేవించే అలవాటూ ఉంది. దీన్ని ఆసరాగా చేసుకుని ఆ వ్యక్తిని ప్రలోభపెట్టి కదిరి పట్టణంలోని జాన్‌డీర్ షోరూమ్‌కు తీసుకెళ్లారు. ఆయనతో సంతకాలు తీసుకోవడం అన్నీ పూర్తి చేసి రుణం మంజూరు చేశారు. సదరు వ్యక్తి ట్రాక్టర్‌ను ఇంటికి కూడా తీసుకురాలేదు. ఆయన పేరు మీద పూర్తి ఎనిమిది లక్షలు ఫైనాన్స్ చేశారు. వాహనం మాత్రం ఆయనకు అప్పగించలేదు. దీన్ని కదిరి ప్రాంతంలోనే మరో వ్యక్తికి అమ్మేశారు. ఇప్పుడు ఎనిమిది లక్షలకు సంబంధించి కట్టాల్సిన వాయిదాల కోసం రికవరీ బృందం ఇంటికెళితే తనకు అంత రుణమిచ్చినట్టు తెలియదని దొడ్డప్ప చెబుతున్నాడు. ఈ విషయం ప్రజాశక్తి దొడ్డప్పను అడుగగా 'మా ఊరి రెడ్డి పిలుచుకుపోతే పోయాను. ట్రాక్టర్ చూశాను. అయినా నాకు ట్రాక్టర్ వద్దని ఆ రోజే చెప్పి.. ఇంటికొచ్చాను.' అని దొడ్డప్ప తెలిపాడు. ఇలా ఈ ప్రాంతంలోనే సుమారు 30 మంది వరకు ఇదే రకమైన బాధితులున్నట్టు సమాచారం. వారందరూ ఇప్పుడు తమకు తెలియకుండానే అప్పులు ఎలా వచ్చిందంటూ తలలు పట్టుకుంటున్నారు. ఈ విషయంలో పోలీసులను ఆశ్రయిస్తామని బాధితులు చెబుతున్నారు.

10న నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన నాయీబ్రాహ్మణ కుటుంబాల విద్యార్థులకు నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జీసెస్ నగర్‌లోని జయమునెమ్మ కళ్యాణమండపంలో ప్రతిభా పురస్కారాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. బుధవారం నాడు జయమునెమ్మ కళ్యాణమండపంలో ప్రతిభా పురస్కారాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ మహిళా ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఉమామహేశ్వరి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరించారు. ఈమెతో పాటు నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటరంగయ్య మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రతిభా పురస్కార ప్రారంబోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి 10వ తరగతి, ఇంటర్ మీడియట్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగస్తులు, కులబాంధవులు, మేధావులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు, సలహాదారులు శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, ప్రధాన కార్యదర్శి శివశంకర్, కోశాధికారి నాగరాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై మంత్రి వ్యాఖ్యలు దారుణం

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు లింగమయ్య

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గురువుల కంటే గూగూల్ మేలు అంటూ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేసిన వ్యాఖ్యలు ఉపాధ్యాయులను అవమానించినట్లు ఉందని, తక్షణమే ఆ వ్యాఖ్యలు ఉప సంహరించుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగమయ్య, గోవిందరాజులు డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఉపాధ్యాయదినోత్సవ వేడుకల్లో మంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ టెక్నాలజీ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదనే కనీస స్పృహ మున్సిపల్ శాఖ మంత్రికి లేకపోడం విచారకరం అన్నారు. విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య నిరంతర భౌతిక సంబంధాలు ఉండటం ద్వారానే పరిపూర్ణ విద్యార్థిగా తయారు అవుతారన్న విషయం మంత్రికి తెలియకపోవడం శోచనీయం అన్నారు. కార్పొరేట్ల అనుకూలంగా సాక్షాత్తు ప్రభుత్వ మంత్రి మాట్లాడటం తీవ్ర ఆక్షేపనీయమని విమర్శించారు. చదువు అంటే వ్యాపారం కాదని, రాష్ట్ర అవసరాలకు తగ్గ నూతన పౌరులను తయారు చేయడమనే విషయాన్ని మంత్రి గుర్తించాలని చెప్పారు. సదరు మంత్రి టెక్నాలజీ ద్వారా తయారు అయ్యారా.. ఉపాధ్యాయుల ద్వారా తయారు అయ్యారా అన్న విషయాన్ని తెలపాలన్నారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉండి ఉపాధ్యాయులను కించపర్చుతూ ఆయన మాట్లాడటం తగదని తెలిపారు. ఇప్పటికైనా మంత్రి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఉపాధ్యాయులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉపాధ్యాయుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

వైసిపి కుట్రతోనే యువగళం వాలంటీర్ల అరెస్టులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే వైసిపి ప్రభుత్వం వాలంటీర్లను పోలీసుల చేత అక్రమంగా అరెస్టు చేయించదని తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయతి గౌస్ మోద్దీన్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వద్ద యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌కు నోటీసులు, యువగళం వాలంటర్ల అరెస్టు దుర్మార్గం అన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు వైసీపీకి ఊడిగం చేయడం సరికాదన్నారు. యువగలం వలంటీర్లపై దాడి చేసిన వైసీపీ రౌడీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

చీరలు పంపిణీ

నందమూరి బాలకష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ పుట్టినరోజును పురస్కరించుకుని బాలకష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు గౌస్ మోద్దీన్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రానున్న కాలంలో మోక్షజ్ఞ మంచి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తాడని, ప్రేక్షకులు ఆదరించాలని గౌస్ మోద్దీన్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నందమూరి అభిమానులు శ్రీధర్ రాయల్, జాఫర్, హరీష్ రెడ్డి, గోపీనాథ్, రామకృష్ణ, ప్రదీప్, చోటు, ముత్యాలు, వెంకటేష్ పాల్గొన్నారు.

అడ్డతిప్పకొండలో ఆగని దోపిడీ

అడ్డతిప్ప కొండలో మట్టి కోసం జరిగిన తవ్వకాలు

- యథేచ్ఛగా మట్టి తరలింపు
- మట్టిమాఫియాకు అధికారుల సాయం .?
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

బుక్కరాయసముద్రంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఒక మండల అధికారిని వారి గుప్పెట్లో పెట్టుకుని కొండను కొల్లగొట్టేస్తున్నారు. అడ్డ తిప్ప కొండను అక్రమ మట్టి వ్యాపారానికి ఉపయోగించేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ కొండ నుంచి మట్టిని తరలించకుపోతున్నా అధికారులు ఎవరూ దీని గురించి పట్టించుకోవడం లేదు. మట్టిమాఫియా నుంచి అందుతున్న ముడుపుల వల్లనే అధికారులు మిన్నకుండిపోతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మట్టి తరలింపునకు గ్రామ సర్వే నెంబర్ 396-7లో 7.5 ఎకరాలు నక్కలతిప్పలో అనుమతి ఉంది. ఇక్కడ తవ్వడం పూర్తి చేసి, నిబంధనలకు విరుద్ధంగా అడ్డతిప్పకొండును తవ్వుతున్నారు. ఇక్కడ కొద్ది నెలల నుంచి అనుమతి లేకుండా రూ.50 లక్షల విలువజేసే మట్టిని తోడి అమ్మేశారు. అడ్డతిప్ప కొండ తూర్పు వైపున జగనన్న కాలనీ పైభాగంలో రాత్రి పూట అనుమతి లేకుండా మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. అడ్డతిప్ప కొండ నామరూపాలు లేకుండా చేయడంలో మట్టి మాఫియా అక్రమాలకు మండలానికి చెందిన ఓ అధికారి సాయం చేస్తున్నారనే గుసగుసలు మండలంలో పెద్దఎత్తున విన్పిస్తున్నాయి. ఈ మట్టి మాఫీయాపై ఎవ్వరైనా మండలంలోని ముఖ్య అధికారికి ఫిర్యాదు చేస్తే తాము దానిని పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. అలా చెప్పడం తప్పా అంతకుమించి ఒక్క చర్య కూడా తీసుకున్న దాఖలాలు లేవు. జెసిబిలను పెట్టి లారీల్లో మట్టిని తరలించుకుపోతున్నా అక్కడ అధికారులు ఎందుకు నిఘా ఉంచడం లేదనే ప్రశ్న వ్యక్తం అవుతోంది. మట్టి తరలింపు నిషేధిత ప్రాంతం అని కూడా బోర్డులను ఏర్పాటు చేయలేదంటే అక్కడి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. విజిలెన్స్ అధికారులు సైతం ఈ మట్టి మాఫియా అక్రమాలపై కన్నేత్తి చూడకపోవడం మరింత ఆరోపణలను రాజేస్తోంది.

ఉన్నతాధికారులు తక్షణం స్పందించాలి

తక్షణం జిల్లా రెవెన్యూ అధికారులు అడ్డతిప్ప కొండను సందర్శించాలి. మట్టి మాఫియా దొంగ అరాచకాలపై చర్యలు తీసుకోవాలి. లీజును అక్రమ మట్టి తవ్వకాల పనులు చేస్తున్నందున రద్దు చేయాలి. తహశీల్దారు, మట్టి మాఫియా డాన్‌పై బహిరంగ విచారణ చేయాలి. మట్టితవ్వకాలకు సహకరిస్తున్నారన్న నేపథ్యంలో ఇక్కడి అధికారులపై కూడా ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి.

ఓ.నల్లప్ప, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు.

పొటాషియం నైట్రేట్ పిచికారీతో ఉపయోగం

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-అనంతపురం

బెంటకు గురైన వేరుశనగ, కంది, ఆముదం పంటలో తేరుకోవాలంటే తప్పని సరిగా వర్షం ఆగిన తరువాత పొటాషియం నైట్రేట్‌ను ఐదు గ్రాములు, 19:19:19 లేదా యూరియాను 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచకారీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో కురిసిన వర్షాలతో భూమిలో తేమను సద్వినియోగం చేసుకుని ఖాళీగా ఉన్న పొలాల్లో ప్రత్యామ్నాయ పంటలైన ఉలవలు, పెసలు, అలసంద, కొర్రలు, జొన్న పంటలను విత్తుకోవడానికి సరైన సమయం అన్నారు. ఉలవలు, పెసలు, అలసంద, కొర్ర విత్తనాలను ప్రభుత్వం 80శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తోందని చెప్పారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే రైతులు వారి గ్రామ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి సబ్సిడీ విత్తనాలను తీసుకోవాలన్నారు. ఆముదం పంట శాఖీయ దశలో ఉన్న నేపథ్యంలో ఎకరానికి 15 కిలోల యూరియాను వస్తే దిగుబడులు ఆశాజనకంగా వస్తాయన్నారు. ఆముదం, కంది పంటల్లో నీటి సంరక్షణ సాలును ఏర్పాటు చేసుకోవడం వల్ల తేమను అధిక రోజులు ఉండేటట్లు చేసుకోవచ్చని తెలిపారు.

చంద్రబాబుని కలిసిన 'దేగల'

శింగనమల : టిడిపి అధినేత చంద్రబాబును బుధవారం రాయదుర్గం పట్టణంలోని రాయల్ డిగ్రీ కాలేజీ లో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే శాలువాతో సన్మానించారు. ఆయనతో పాటు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాసూల చంద్ర మోహన్, నిట్టూరి శివాజీ, బండమీదపల్లి, మాజీ ఎంపిటిసి చిక్కాల చంద్రాయుడు, టిడిపి బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగుర పెద్దన్న, తరిమెల చిరంజీవి ఉన్నారు.

చోరీకి గురైన విగ్రహం లభ్యం

యాడికి : మండల కేంద్రంలోని కుంట సమీపంలో ఉన్న గంగమ్మ ఆలయంలో శ్రీకష్ణుని విగ్రహం గత నాలుగు రోజుల క్రితం చోరీకి గురైన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం కుంటలో ఉన్న ఫస్ట్ రోడ్‌లో చోరీకి గురైన విగ్రహం స్థానికులకు కన్పించింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు విగ్రహాన్ని ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డికి అందజేశారు.

దొంగలొచ్చారు జాగ్రత్త..!

ప్రజాశక్తి-పుట్లూరు

రోడ్డు వైపు ఉండే ఇళ్లు, తాళం వేసిన ఇళ్లలో చోరీలు చేసే ఓ గ్యాంగ్ ఢిల్లీ నుంచి జిల్లాలోకి ప్రవేశించిందని, వీరు పగటిపూటైనా, రాత్రిపూటైనా తాళం వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ దిలీప్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఈ ముఠా తాడిపత్రి-అనంతపురం హైవేకి ఆనుకుని ఉన్న గ్రామాలు, ఇతర ఊర్లలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న గ్రామాల్లో ఎక్కువగా దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. కావున ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ మండల ప్రజలకు సూచించారు.

In the court of the Hon'ble prl.Junior Civil Judge : Ananthapuramu
O.S. No: 692/2021
Between:
P.Lakshmi and others ...**plaintiffs**
And
P.Kesavaiah and another ...**Defendants**
Notice to Defendant No:1
D1:P.Kesavaiah S/o P.Narayana Rao, Srimathi Yeddula Pedda Anjinamma Nilayam 2nd Floor, Umanagar, Beside Yellamma Temple, Ananthapuramu.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 22-10-2023 తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు గాని హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.R.K. Mohan Advocate,
Anantapuramu, Cell:9440787100.

In the court of the Hon'ble prl.Junior Civil Judge : Ananthapuramu
I.A.No.734/2021 in O.S. No: 692/2021
Between:
P.Laksmi and others ...**Petitioners/plaintiffs**
And
P.Kesavaiah and another
...**Respondants/Defendants**
Notice to Respondant No:1
R1:P.Kesavaiah S/o P.Narayana Rao, Srimathi Yeddula Pedda Anjinamma Nilayam 2nd Floor, Umanagar, Beside Yellamma Temple, Ananthapuramu
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 22-10-2023 తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు గాని హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.R.K. Mohan Advocate,
Anantapuramu, Cell:9440787100.

In the court of the IVth Addl. District Judge :Ananthapuramu
O.S. No:22/2022
Between:
Kanthamma and others ...**plaintiffs**
And
K.Peddanna and others ...**Defendants**
Notice to Defendant No:7
D7:D.Ramesh Reddy S/o Venkata Subbareddy R/at D.No:1-1472, Ramnagar Extension, Kamma Bhavan Back Side, Near Rudram Peta Bypass, Ananthapuramu.
పై నెంబరు కేసులో 7వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 25-09-2023 తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు గాని హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.R.K. Mohan Advocate,
Anantapuramu, Cell:9440787100.

In the court of the IVth Addl. District Judge :Ananthapuramu
I.A.No.132/2022 in O.S. No:22/2022
Between:
Kanthamma and others ...**Petitioners/plaintiffs**
And
K.Peddanna and others
...**Respondants/Defendants**
Notice to Respondant No:7
R7:D.Ramesh Reddy S/oVenkata Subbareddy R/at D.No:1-1472, Ramnagar, Extension, Kamma Bhavan Back Side, Near Rudram Peta Bypass, Ananthapuramu
పై నెంబరు కేసులో 7వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 25-09-2023 తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు గాని హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.R.K. Mohan Advocate,
Anantapuramu, Cell:9440787100.

In the court of the Prl. District Judge :Ananthapuramu
A.R.B.O.P. No:02/2023
Between:
J.Padmavathi ...**Petitioners**
And
M/s Shriram City Union Finance Ltd. Ananthapuramu.Rep by its GPA Holder Sri G.V.Ravichandra and others ...**Respondants**
Notice to Respondant No:3
R3:J.Sreenivasa Mohan S/o Late Sri J.Venkataramudu, OCC.Vice Principal, Narayana English Mediam School, Near Ganga Gowri Theatre, Ananthapuramu
పై నెంబరు కేసులో 3వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 15-09-2023 తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు గాని హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
S.PRANADEEP, Advocate,
Anantapuramu, Cell:9885988576.

In the court of the Hon'ble. District Judge :Ananthapuramu
G.W.O.P. No:54/2023
(In The Matter of Property Relating to the Minor (1).B.G.Deekshith Reddy and (2). G.B.Chethan Kumar Reddy)
Between:
Beduduri Latha W/o B.G.Chandra Sekhar Reddy, R/at D.No:3/204, Kattakindapalli Village and Post, Ananthapuramu Mandal ...**Petitioner**
And
Nil ...**Respondants**
ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై నెంబరు కేసులో మైనర్లు అయిన (1).B.G.Deekshith Reddy, (2). G.B.Chethan Kumar Reddy లకు సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరి కేసు 18/09/2023వ తేదీ ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల స్వతహాగా గానీ లేక వకీలు గాని హాజరై తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.
SCHEDULE
Property situated in the RD of Anantapuramu and SRD of Anantapuramu rural and Alamuru village lands and its panchayat and Anantapuramu, Babu:Viv: Govt. Dry; Sy.No:159 measuring A.c.24.16 cents pyki A.c.8.05 cents pyki A.c.1.00 cents pyki A.c.0.85 cents pyki 0.40 H.S. pyki measuring A.c.0.40 cents out of it A.c.0.02.95 cents only or 0.012 H.S.
Boundaries: East:Remaining land in the same S.No. South:Land of Parandhama Reddy
West:Remaining land of vendor in the same S.No.
North :25 feet road
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఆలూరు రాఘవేంద్ర, అడ్వకేటు, అనంతపురం
సెల:**9440181500**

వినాయక చవితి మండప పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

వినాయక మండపం ఏర్పాటు పనులను పూజలు చేసి ప్రారంభిస్తున్న మేయర్ వసీం, తదితరులు

నగరంలో వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి వేడుకలను బుధవారం నగర మేయర్ మహమ్మద్ వసీం పూజలు చేసి పనులను ప్రారంభించారు. వినాయక చౌక్ ఆధ్వర్యంలో సప్తగిరి సర్కిల్‌లో నిర్వహించే వినాయక చవితి వేడుకల మండప నిర్మాణం పనులను ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా మేయర్‌తో పాటు గౌరవాధ్యక్షులుగా డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భారతీయుల అతిముఖ్యమైన పండుగల్లో వినాయక చవితి ఒకటన్నారు. ప్రతి ఒక్కరూ ఏ పని మొదలుపెట్టినా మొదట పూజించేది వినాయకుడినేనని, వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏటా గొప్పగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 1983లో ప్రారంభించి 41ఏళ్లుగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తుడటం గొప్ప విషయమన్నారు. వినాయక ఉత్సవ సమితి వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను పాలకవర్గం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్, అనిల్ కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, నాయకులు శ్రీనివాసులు, లలిత్‌కుమార్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు, కార్యదర్శులు శ్రీనివాసులు, ప్రమోద్‌కుమార్, మురళి, రామచంద్రయ్య, శరత్‌బాబు, హర్ష, సందీప్, సత్యనారాయణ, గోపి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దుర్గంలో జ్వరాలపై సర్వే

ప్రజాశక్తి-నార్పల

దుర్గంలో జ్వరాలపై సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మండల పరిధిలోని శిద్దరాచెర్ల గ్రామ పంచాయతీ దుర్గం గ్రామంలో బుధవారం సర్పంచి సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో బి.పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ఇంటింటినీ సందర్శించి జ్వరాలపై సర్వే నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. అలాగే నీటి తొట్టెలు, డ్రమ్ములను శుభ్రం చేయించి మురుగునీరు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ప్రజలు జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండి కాచి చల్లార్చిన నీరు తాగాలని, సాయంకాలం వేళ వేపాకు పొగ వేసుకోవాలని, నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని, జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి సాకే రామాంజనేయులు, పిహెచ్ఎన్ విజయమ్మ, సూపర్‌వైజర్ శ్రీరాములు, ఎంహెచ్ఎల్‌పి అమృత, ఎఎన్ఎం ఫరీదాబాను, ఆశా వర్కర్లు వీరనారాయణమ్మ, సునీత, ఈశ్వరమ్మ, అంజలి పాల్గొన్నారు.

సంచార జాతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుత్తి

సమావేశంలో మాట్లాడుతున్న వై.శ్రీనివాసులు

సంచార జాతుల సమస్యలను పరిష్కరించాలని సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కాలువగడ్డ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం దాసరి సంక్షేమ సంఘం నాయకుడు రామాంజనేయులు అధ్యక్షతన సంచార జాతుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార జాతులకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక పాఠశాలల ద్వారా విద్యనందించాలని కోరారు. సమస్యల సాధనకై ఈ నెల 15వ తేదీ గుంతకల్లులో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మహిళా అధ్యక్షురాలు ఇందిరాదేవి, సుంకయ్య, మహేష్, కుళ్లాయప్ప, వెంకటస్వామి, సంజీవ, రామంజి, మారి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని చంద్రబాబుకు వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న అలీ

డి.హీరేహాల్ మండలంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ టిడిపి అధినేత చంద్రబాబుకు స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షుడు నాదే అలీ వినతి పత్రం అందజేశారు. ఆయన బుధవారం రాయదుర్గంలో చంద్రబాబును కలిసి ఈ విషయంపై వివరించినట్లు తెలిపారు. అపారమైన ఇనుప ఖనిజం ఉన్న హీరేహాల్ మండలంలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలోని వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. స్టీల్ ప్లాంటు ఏర్పాటు కోసం పదేళ్ల క్రితమే ప్రతిపాదన జరిగినా, కొన్ని కారణాల వల్ల కార్యాచరణకు నోచుకోలేదన్నారు. సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు కర్నాటకకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన చంద్రబాబు టిడిపి అధికారంలోకి రాగానే ఓ కమిటీని వేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇదే విషయంపై ఇదివరకే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్, రాష్ట్ర ప్రభుత్వానికి పోస్టు ద్వారా వినతి పత్రాలు పంపినట్లు నాదే అలీ తెలిపారు.

క్రీడాకారిణికి చేయూత అభినందనీయం

ప్రజాశక్తి- అనంతపురం

రాధికకు ఆర్థికసాయం అందజేస్తున్న నగర మేయర్ వసీం

క్రీడాకారులకు పేదరికం అడ్డుకాకూడదన్న భావనతో దాతలు ఆర్థికసాయం అందించడం అభినందనీయమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. జిల్లాకు చెందిన జేడే రాధిక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి సాఫ్ట్‌బాల్ ప్లేయర్‌గా రాణిస్తోంది. ఇప్పటికే నాలుగు సార్లు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఈ క్రమంలోనే అక్టోబర్ 6 నుంచి 8వ తేదీ వరకూ కెనడాలో జరిగే టోర్నమెంట్‌కు వెళ్లేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది. ఈ విషయం తెలుసుకున్న యర్రప్పరెడ్డి, నగేష్‌రెడ్డి, మధు, దాదావలి, నోబుల్ హెల్పింగ్ హ్యాండ్స్ సమకూర్చిన రూ.22,500ను వసీం ద్వారా క్రీడాకారిణి జేడే రాధికకు అందజేశారు. ఇప్పటికే ప్రయివేట్ డాక్టర్ల అసోసియేషన్ ద్వారా రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నేత మేరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజలకు మెరుగైన వైద్యం : మంత్రి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా నిర్మించిన 50 పడకల అదనపు ఆసుపత్రి భవనాన్ని బుధవారం మంత్రి ఎమ్మెల్సీ మంగమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టిడిపి హయాంలో పేద ప్రజల వైద్యాన్ని గాలికి వదిలి కార్పొరేట్ ఆసుపత్రులకు ఊతమిచ్చేలా పని చేశారన్నారు. అనుకోని సంఘటనలు జరిగి పేద ప్రజలు ప్రభుత్వ వైద్యశాలకు వస్తే ఇక్కడ పరికారాలు, మందులు, తగిన వైద్యులు లేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. దీనిని గుర్తించి సిఎం జగన్ ప్రభుత్వాసుపత్రుల్లో అధునాతన వైద్య పరికరాలతో పాటు వైద్య సేవలను మెరుగుపరచారన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేశవ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన చంద్రబాబు

ఎమ్మెల్యే కేశవ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు చంద్రబాబు

ప్రజాశక్తి-ఉరవకొండ

ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారుడు విక్రమసింహ వివాహ రిసెప్షన్ బుధవారం మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి అధినేత చంద్రబాబు హాజరై వధూవరులు విక్రమసింహ, లక్ష్మిచైతన్యలను ఆశీర్వదించారు. అంతకుముందు చంద్రబాబుకు ఎమ్మెల్యే కేశవ్ కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, అధికారులు టిడిపి, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సంత్ సేవాలాల్ ఆలయంలో సీనియర్ డిపిఒ జయశంకర్‌చౌహాన్ కుటుంబ సభ్యులు

సంత్ సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుత్తి

మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో వెలసిన సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో బుధవారం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిపిఒ జయశంకర్‌చౌహాన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సంత్ సేవాలాల్, జగన్మాత ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హాతి శంకర్ చౌహాన్, రామ్‌శంకర్ చౌహాన్, పుల్లే శంకర్ చౌహాన్, జావాద్‌సింగ్, బాదావత్ వెంకట్రావు, సంత్ సేవాలాల్ మహారాజ్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భూక్య వెంకటరమణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై ఖైదీలకు అవగాహన

గుత్తి : ఖైదీల ఆరోగ్య సంరక్షణలో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రత్యేక సబ్ జైలులో ఐఎస్‌హెచ్‌టిహెచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిటిఎస్ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, హ్యాండ్స్ స్వచ్ఛంధ సంస్థ టిఐ ప్రాజెక్టు మేనేజర్ రమేష్ మాట్లాడుతూ బయట సమాజంతో పాటు జైలులో ఉన్న వారందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. హెచ్ఐవి, సుఖ వ్యాధులు, క్షయ, హెపటైటిస్ నివారణ పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హ్యాండ్స్ స్వచ్ఛంధ సంస్థ ఎఎన్ఎం కవితారెడ్డి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

గురువులకు సన్మానం



హెచ్ఎం చంద్రశేఖర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శింగనమల : మండల పరిధిలోని సోదనపల్లి జడ్‌పి హైస్కూల్‌లో మంగళవారం హెచ్ఎం అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అంతరం ఎంఇఒ శివప్రసాద్, హెచ్ఎం జె.చంద్రశేఖర్ గౌడ్‌ను, గురువులను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివేకానంద, మధుసూదన్‌రెడ్డి, బైపరెడ్డి, సురేష్, రాజేష్, పరిమళా దేవి, హేమలత, రుక్మిణీదేవి, రజిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తులు

బైక్‌ను ఢీకొన్న బొలెరో.. ఇద్దరు మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు

బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడి మృతిచెందిన సంఘటన బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని వడ్డుపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాలు.. ఆత్మకూరు గ్రామానికి చెందిన సోలసముద్రం సురేష్‌రెడ్డి(45), కటారి మనోహర్‌రెడ్డి(30) ద్విచక్ర వాహనంపై వడ్డుపల్లి నుంచి ఆత్మకూరు వైపు వెళుతుండగా గ్రామ సమీపంలో ఎదురుగా టమోటా లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో అనంతపూరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ జనార్ధన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

తాడిపత్రి రూరల్ : రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం రూరల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రి పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన పాల వ్యాపారి రమేష్ కుమారుడు వంశీకృష్ణ(24) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని న్యూరో స్పెషలిస్ట్ దగ్గర చికిత్స తీసుకుంటున్నాడు. మానసికంగా కుంగిపోయిన అతను జీవితంపై విరక్తి చెంది ఉదయం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని తాడిపత్రి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు రైల్వే సిఐ తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పుట్లూరు : మండల పరిధిలోని జిసి పల్లి గ్రామానికి చెందిన గోపాలకృష్ణ భార్య కాయపటి గంగాదేవి వయస్సు(36) కడుపునొప్పి భరించలేక నాలుగు రోజుల క్రితం డీజిల్ ఒంటిపై పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. అప్పటి నుంచి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె బుధవారం ఉదయం మృతి చెందింది. ఆమె తండ్రి పిట్ట గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

తాడిపత్రి రూరల్ : పెన్నా నది నుంచి అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సెబ్ అధికారులు సీజ్ చేశారు. సెబ్ సిబ్బంది బుధవారం ఉదయం మండల పరిధిలోని ఈ.గూడూరు గ్రామ సమీపంలో పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు సెబ్ సిఐ విజయ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థుల మిస్సింగ్ కేసు ఛేదింపు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

విద్యార్థులతో సిఐ నాగార్జునరెడ్డి, ఎస్ఐ

విద్యార్థుల మిస్సింగ్ కేసును బుక్కరాయ సముద్రం పోలీసులు 24 గంటల్లోపే ఛేదించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం సిఐ నాగార్జునరెడ్డి తెలిపిన వివరాలు. మండల పరిధిలోని వడియంపేట గ్రామ సమీపం లో ఉన్న కేశవరెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ముగ్గురు 9వ తరగతి విద్యార్థులు మంగళ వారం ఎవరికీ సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయారు. స్కూల్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు సిఐ కేసు నమోదు చేశారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ డీఎస్పీ బివి శివారెడ్డి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి జిల్లాతో పాటు పొరుగు జిల్లాల్లో గాలించారు. మీడియా, పోలీసు గ్రూపుల్లో విద్యార్థుల ఆచూకీ కోసం పోస్టులు పెట్టి అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో కర్నూలు రైల్వే స్టేషన్‌లో ఉన్న ఆ ముగ్గురు విద్యార్థుల ఆచూకీ కనిపెట్టారు. 24 గంటలు కూడా గడవకనే విద్యార్థుల మిస్సింగ్ కేసును ఛేదించిన సిఐ, ఎస్ఐ శ్రీనివాస్, పోలీసు బృందాలను ఎస్పీ అభినందించారు.

ఉరుసు నిర్వహణకు విరాళం

ఉరవకొండ : పట్టణంలోని 'పాక్ దామన్ హజరత్ సయ్యదున్నిసా బీబీ జైనబ్బి రహంతుల్లా అలైహ' దర్గా ఉరుసు ఉత్సవాల నిర్వహణకు జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరంబాషా రూ. 25,116, మండల కో అప్షన్ సభ్యుడు పామిడి సలీం రూ. 25 వేలు దర్గా కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు హోతూరు బాషా, ఉపాధ్యక్షుడు బ్యాళ్ల ప్రసాద్, సెక్రటరీ షాకీర్, జాయింట్ సెక్రటరీ శర్మాస్, ట్రెజరర్ జెండా జిలాన్, అసోసియేట్ అధ్యక్షుడు వడ్ల సలీమ్, సభ్యులు అన్వర్, నబిరసూల్, అన్సర్ ఆసిఫ్, తేజ, ఎంఎ జిలాన్, దర్గా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహి చంద్రబాబు

గుత్తి : రాయలసీమ జిల్లాలకు టిడిపి అధినేత చంద్రబాబు ద్రోహం చేశారని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంతమైన అనంతపురంలో వైఎస్ఆర్ హయాంలో అనేక తాగు, సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తి చేశారన్నారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం ఉన్న అనంతపురానికి అన్యాయం చేసిన చంద్రబాబుకు జిల్లాలో పర్యటించే అర్హత లేదన్నారు. గుత్తి చెరువుకు సాగునీరు తెచ్చేందుకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని, త్వరలోనే పూర్తిస్థాయిలో నింపుతారన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ గాదిలింగ, కో-కన్వీనర్ దేవా, జ్ఞానేశ్వర్‌రెడ్డి, గ్రానైట్ శివ, మల్లికార్జున, దామోదర్ యాగంటి పాల్గొన్నారు.

సంబరంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముదిగుబ్బలో బుధవారం మండల వైసిపి అధ్యక్షుడు ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటు చేసి అర్చకుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా అనంతపురం నగరానికి చెందిన హైకోర్ట్ అడ్వకేట్ రమణయాదవ్, వైసిపి స్టేట్ లీగల్ సెల్ మెంబర్ రమణ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు యావత్ జగత్ పరిపాలనకు, న్యాయ సంరక్షణకు, దుష్ట శిక్షణకు గీతోపదేశం చేశారన్నారు. మనిషి జీవనశైలి, నడవడిక, జీవిత పరమార్థం గీతోపదేశంలో తెలియజేశారన్నారు. గురువారం వేడుకల ముగింపు సభలో యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆదినారాయణ యాదవ్ కోరారు.

శ్రీశివసాయి ప్రశాంతి స్కూల్‌లో ..

అనంతపురం నగరంలోని శ్రీశివసాయి ప్రశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో అలరించారు.

'సాయి గోకులం'లో ..

అనంతపురం : 'తలపై నెమలి పింఛం.. ఓ చేతిలో పిల్లనగోవి.. మరో చేతిలో వెన్నముద్దతో చిన్నికృష్ణుల ఆనంద విహారం సాక్షాత్తు రేపల్లెను తలపించింది. సాయి ట్రస్ట్, శ్రీ నిత్య కళా నిలయం సంయుక్త ఆధ్వర్యంలో లలిత కళా పరిషత్‌లో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయసాయి కుమార్ నేతృత్వంలో జరిగిన వేడుకల్లో ప్రముఖ నాట్యాచార్యులు సంధ్యామూర్తి శిష్య బృందం ఆటపాటలు, సంప్రదాయ గీతాలతో హోరెత్తించారు. ఆద్యంతం కృష్ణాష్టమి పర్వదినం విశిష్టతను తెలిపే ఉట్ల ఉత్సవం, కోలాటం, శ్రీకృష్ణతులాభారం జరిగిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఆత్మీయ అతిథులుగా జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్, లలిత కళా పరిషత్ కార్యదర్శి పద్మజ తదితరులు హాజరై సాయి ట్రస్టు సేవలను కొనియాడారు. సాయి గోకులంలో గోపిక, కృష్ణ వేషధారణలో మెరిసిన చిన్నారులకు మెడల్స్, తీయటి బహుమతులతో పాటు కిరీటాలు, నెమలి పింఛం అందజేశారు.

'సాయి గోకులం'లో శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు

బచ్‌పన్ స్కూల్‌లో శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు

బచ్‌పన్ ప్లే స్కూల్‌లో..

అనంతపురం కలెక్టరేట్ : బచ్‌పన్ ప్లే స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రామ్‌నగర్‌లోని బచ్‌పన్ స్కూల్‌లో విద్యార్థులు శ్రీకృష్ణుని వేశధారణలు ధరించి అలరించారు. ఈ కార్యక్రమంలో బచ్‌పన్ స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మి సరితరెడ్డి, డైరెక్టర్ అన్వర్‌జాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తమ పిల్లలకు శ్రీకృష్ణుని, గోపిక వేషంలో అలంకరించారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు.

చంద్రబాబును ప్రజలు నమ్మరు : వైసిపి

ప్రజాశక్తి-రాయదుర్గం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

టిడిపి అధినేత చంద్రబాబు చేసే తప్పుడు హామీలు, వాగ్ధానాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వైసిపి నాయకులు తెలిపారు. పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో బుధవారం సాయంత్రం వైసిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వి.భోజరాజునాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో వ్యవసాయ రంగం, ప్రాజెక్టులపై బహిరంగ సభలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలే అన్నారు. జీడిపల్లికి కృష్ణా జలాలు, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం, రాయదుర్గం రక్షిత తాగునీటి పథకం వైఎస్ఆర్ కృషే అన్నారు. పదవీకాంక్షతో ఎన్టీఆర్‌ను గద్దె దింపిన చంద్రబాబుకు బళ్లారిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదన్నారు. బషీరాబాగ్‌లో రైతులను పొట్టన పెట్టుకున్న చంద్రబాబుకు విద్యుత్ ఛార్జీల గురించి మాట్లాడే నైతికత లేదన్నారు. బిటిపి ఎత్తిపోతల పథకం భూనిర్వాసిత రైతులకు ఒక్క రూపాయి నష్టపరిహారం చెల్లించలేదన్నారు. నియోజకవర్గంలో ఇసుక మాఫియా ఎవరి హయాంలో జరిగిందో అందరకీ తెలుసన్నారు. సమావేశంలో రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పోరాలు శిల్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, గుమ్మగట్ట, రాయదుర్గం జడ్పిటిసి సభ్యులు మహేష్, మల్లికార్జున, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మండల కన్వీనర్లు వన్నూరుస్వామి, మంజునాథ, నాయకులు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

ఆసుపత్రిలో అన్నదానం

పుట్లూరు : టిడిపి నాయకులు జెసి పవన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని కోమటికుంట గ్రామానికి చెందిన కులశేఖర్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మినరసింహా ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో రోగులకు అన్నదానం, సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు భోజనం, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, రామచంద్రనాయుడు, జయచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.